# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

RNI - TELTEL/2023/87644

సంచిక : 169 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 24-9-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00


**నీలగిరి నిత్యపద్యం**

ఆటవెలది

జోడునెడ్లబండి జోరుగా వాడేను
నాటిప్రజలు జూడ మేటిగాను
ఎండ్లబండియన్న యెరుగరు కొంతైన
నేటితరము నడుగు సూటిగాను

మీ
నలుమాసు విజయప్రసాద్
తెలుగు బోధకులు,కవి

---


**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.


# భారత్-పాక్ యుద్ధాన్ని నేనే ఆపా..

**ఐరాస సర్వసభ్య సమావేశంలో ట్రంప్..**



న్యూఢిల్లీ,

భారత్-పాకిస్తాన్ యుద్ధాన్ని నేనే ఆపానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటించారు. ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో ట్రంప్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడి తర్వాత.. పాకిస్తాన్‌లోని ఉగ్రస్థావరాలపై భారత్ మెరుపుదాడులు నిర్వహించింది. ఆ తర్వాత ఇరుదేశాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ఇరుదేశాల మధ్య యుద్ధాన్ని తానే ఆపానని ట్రంప్ చాలాసార్లు

-మిగతా 2 లో

# ఈసారి జాతరను గొప్పగా చేసుకుందాం

**ఆదివాసీ జాతరకు కేంద్రం నిధులు ఇవ్వాల్సిందే**



- కుంభమేలా చేసుకున్న పుణ్యమేంది
- మేడారం చేసుకున్న పాపమేంది
- కేంద్రానికి సీఎం రేవంత్ డిమాండ్
- మేడారం సందర్శన..అభివృద్ధి పనులపై సమీక్ష
- జాతర లోగా పనుల పూర్తికి ఆదేశాలు
- గద్దెలను దర్శించుకుని ప్రత్యేక పూజలు
- నిలువెత్తు బంగారం సమర్పించిన రేవంత్ రెడ్డి

ములుగు,

ఆదివాసీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కుంభమేళాకు రూ.వేల కోట్లు ఇస్తున్న కేంద్రం.. ఆదివాసుల కుంభమేళా 'మేడారం జాతర'కు మాత్రం ఎందుకు నిధులు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. ఈ జాతరకు జాతీయ హోదా గుర్తింపు ఇవ్వాలని, ఈ మేరకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా మేడారం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల గద్దెలను దర్శించుకున్న అనంతరం ఆలయ అభివృద్ధి

-మిగతా 2 లో



# ఆల్మట్టి ఎత్తుపై సుప్రీం ను ఆశ్రయిస్తాం

- కృష్ణా,గోదావరి జలాల వాటాలో రాజీపడం
- ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ వెల్లడి



న్యూఢిల్లీ,

కృష్ణా జలాల వివాదంపై ఢిల్లీలో కృష్ణా ట్రిబ్యునల్ ముందు తెలంగాణ ప్రభుత్వం తమ వాదనలను వినిపిస్తోంది. ఈ సందర్భంగా తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, తమ వాదనల వివరాలను వెల్లడించారు. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ ఎత్తును పెంచే అంశాన్ని తెలంగాణ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఈ విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో ఏ ప్రభుత్వం ఉన్నా తమ రాష్ట్ర వాటా విషయంలో రాజీ పడేది లేదని.. కృష్ణా, గోదావరి జలాల్లో తమ వాటా కోసం రాజీలేని పోరాటం

-మిగతా 2 లో

# ప్రజల సొమ్ముతో నేతల విగ్రహాలా..?

- అసలు విగ్రహ ఏర్పాటునకు ప్రభుత్వ నిధులను ఎందుకు ఉపయోగించాలి?
- తమిళనాడు డిఎంకె ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ప్రశ్న



న్యూఢిల్లీ

'మీ నేతలను కీర్తించేందుకు ప్రజాధనాన్ని ఎలా వినియోగిస్తారు" అంటూ.. తమిళనాడు డిఎంకె ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలంటూ సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం పిటిషన్ వేయగా.. సుప్రీం కోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో.. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ ప్రశాంత్

-మిగతా 2 లో



# ట్రంప్ చర్యలతో ఇంటాబయటా విమర్శలు

- వీసా ఫీజుల పెంపుతో అమెరికాకు నష్టమే
- కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,

హెచ్1బీ వీసాల ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకొన్న నిర్ణయం పెను సంచలనం సృష్టించడం ఒక ఎత్తయితే , దీనిపై దేశీయంగా, విదేశాల్లోనూ విమర్శలు వెల్లువెత్తున్నాయి. ట్రంప్ నిర్ణయంపై టెక్ కంపెనీలు సమాలోచనలు చేస్తున్నాయి. దీనిపై తాజాగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయ కారణాలతోనే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకొని ఉండొచ్చన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శశిథరూర్ మాట్లాడుతూ...ట్రంప్ నిర్ణయాలు దేశీయ రాజకీయాలతో ముడిపడి ఉంటాయని అభిప్రాయపడ్డారు. హెచ్1బీ వీసాల కారణంగా ఎక్కువ జీతాలు తీసుకొనే అమెరికన్ల కంటే, తక్కువ జీతాలు తీసుకొనే భారతీయుల వైపే అక్కడి కంపెనీలు మొగ్గుచూపుతున్నాయని ట్రంప్ ఆయన కార్యవర్గం భావిస్తోంది. అయితే, ఫీజు లక్ష డాలర్లకు పెంచితే తమకు కావాల్సిన, ఎక్కువ నైపుణ్యం కలిగిన వ్యక్తులు మాత్రమే అమెరికాకు వస్తారని వారు అనుకుంటున్నారు. ఈ నిర్ణయం వెనక ట్రంప్ లాజిక్ ఏంటో, ఇది నిజంగా

-మిగతా 2 లో



# జీఎస్టీతో ముందే వచ్చిన దసరా,దీపావళి

- కాంగ్రెస్ హయాంలో 28శాతంతో దోచుకున్నారు
- విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న రఘునందన్

విజయవాడ,

ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2025లో దసరా, దీపావళి పండుగలను జీఎస్టీ రూపంలో ముందుగానే తీసుకువచ్చారని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఉద్ఘాటించారు. కొంతమంది తెలివి లేని వాళ్లు జీఎస్టీ గురించి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. వాళ్లందరికీ మంచి బుద్ధి ప్రసాదించాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు. విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గా

-మిగతా 2 లో

# కేసీఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు

**లక్షల కోట్లు అప్పలు చేసి ఆగంచేసారు**

- రాష్ట్ర బడ్జెట్‌లో నెలకు 11 వేల కోట్ల వడ్డీలు కడుతున్నాం
- మండిపడ్డ డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క



ఖమ్మం

: రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన ఏడున్నర లక్షల కోట్ల అప్పులు ఏమయ్యాయని ప్రశ్నిస్తే.. పదేండ్లు పరిపాలించిన నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమాలు నిలదీస్తే సమాధానంచెప్పడం లదన్నరు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయని భావించి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కుటుంబం చేతిలో పదేండ్లు తెలంగాణ బందీ అయ్యిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో నెలకు 11 వేల కోట్ల వడ్డీలు కడుతున్నామని, గత

-మిగతా 2 లో



# కోల్‌కతాలో కుంభవృష్టి

- 10 మంది మృతి
- 24 గంటల్లోపు 251 మీ.మీ వర్షపాతం

కోల్‌కతా

పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. సోమవారం అర్ధరాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షానికి నగరం అంతటా రోడ్లు, నివాస సముదాయాలు జలమయమయ్యాయి. దీంతో మంగళవారం నగరం అంతటా ట్రాఫిక్, ప్రజా రవాణా, రోజువారీ జీవితం స్తంభించిపోయింది. మరోవైపు భారీ వర్షాల కారణంగా 10 మంది మరణించారు. వీరంతా విద్యుత్‌షాక్‌తో మరణించడం మరింత విషాదం. అలాగే, నగరంలో 24 గంటల కంటే తక్కువ సమయంలో 251.4 మీమీ వర్షపాతం నమోదయింది. 1986 తరువాత (259.5 మీ.మీ) ఇదే అత్యధిక వర్షపాతం. గత 137 ఏళ్లలో ఇది ఆరో అత్యధిక వర్షపాతం. నగరంలోని దక్షిణ, తూర్పు ప్రాంతాలలో వర్ష ప్రభావం ఎక్కువగా ఉందని, గరియా కామదహరిలో కొన్ని గంటల్లోనే 332 మీ.మీ వర్షపాతం, జోధ్‌పూర్ పార్క్‌లో 285 మీ.మీ వర్షపాతం నమోదైందని కోల్‌కతా మున్సిపల్ కార్పొరేషన్ (కెఎంసి) తెలిపింది. అలాగే, కాలిఘాట్‌లో 280 మీ.మీ, టాప్సియాలో 275 మీ.మీ, బల్లిగంజ్‌లో 264 మీ.మీ, ఉత్తర

-మిగతా 2 లో

# కేటీఆర్‌కు అరుదైన గౌరవం

- తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025కు ఆహ్వానం



హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు అరుదైన గౌరవం దక్కింది. అమెరికాలో జరగనున్న ప్రతిష్ఠాత్మక 'తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానం అందింది. ఈ ఆహ్వానాన్ని తాల్ హాస్పిటల్స్ సీఈఓ శ్రీ సాయి గుండవెల్లి హైదరాబాద్‌లో కేటీఆర్‌కు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్శిటీ- మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్ యాదవ్ కూడా గుండవెల్లి వెంట ఉన్నారు. అక్టోబర్ 24న కాలిఫోర్నియాలోని యూనివర్సిటీ-ఆఫ్ కాలిఫోర్నియా శాన్ డియాగో లో ఈ 'హెల్త్‌ఫెస్ట్ 2025' నిర్వహించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య నిపుణులు, విధాన నిర్ణేతలు, ఆవిష్కర్తలు, మార్పు తీసుకొచ్చేవారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి,

-మిగతా 2 లో

# మిషన్ భగీరథతో 42వేల కోట్లు వృథా

- ఒక్క ఇంటికీ నీరు ఇచ్చిన దాఖలాలు లేవు
- రాష్ట్రన్ని అప్పుల్లో ముంచిన కేసీఆర్ ప్రభుత్వం
- మంత్రి వివేక వెంకటస్వామి విమర్శలు



మంచిర్యాల

గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మిషన్ భగీరథ పథకం అట్టర్ ఫ్లాప్ అని మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శించారు. 42 వేల కోట్ల రూపాయలతో మిషన్ భగీరథ పథకం తీసుకొచ్చి ఒక్క ఇంటికి చుక్క తాగు నీరు అందించలేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాల పేరుతో వేల కోట్ల ప్రజా ధనాన్ని దోచుకుందని విమర్శించారు. మందమర్రి కాంగ్రెస్ పార్టీ

-మిగతా 2 లో

## ఆల్మట్టి ఎత్తుపై
# సుప్రీంను ఆశ్రయిస్తాం

(మొదటి తరువాయి)

చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ తరపున సీనియర్ అడ్వకేట్ వైద్యనాథన్ మూడు రోజుల పాటు- వాదనలు వినిపిస్తున్నారు. కృష్ణా నది ప్రవాహం, క్యాచ్‌మెంట్ ఏరియా, జనాభా వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని తమకు 70 శాతం నీటి వాటా కేటాయించాలని కోరుతున్నామని చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 555 టిఎంసిల నీటిని కేటాయించాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది. గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలతో తాము ఏకీభవించడం లేదని, అందుకే ఫైల్ రీఓపెన్ చేసి మొదటి నుంచి వాదనలను వినిపిస్తున్నామని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అండర్ సెక్షన్ 3 రిఫరెన్స్ పై ప్రస్తుతం విచారణ జరుగుతోందని, ఫిబ్రవరి నుంచి వాదనలు కొనసాగుతున్నాయని, ప్రస్తుతం తుది వాదనలు వినిపిస్తున్నామని తెలిపారు. ఈ వాదనలపై ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఇప్పటికే బ్రీఫింగ్ జరిగిందని, తెలంగాణకు రావాల్సిన నీటి వాటా కోసం పూర్తిస్థాయిలో పోరాడుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# ప్రజల సొమ్ముతో నేతల విగ్రహాలా..?

(మొదటి తరువాయి)

కుమార్‌లతోకూడిన ధర్మాసం తమిళనాడు ప్రభుత్వంపై సీరియస్ అయ్యింది. ”అసలు విగ్రహ ఏర్పాటునకు ప్రభుత్వ నిధులను ఎందుకు ఉపయోగించాలి?. మీ మాజీ నేతలను కీర్తించడానికి ప్రభుత్వ నిధులను ఎందుకు ఖర్చు చేయాలి?” అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఈ విషయంలో గతంలో మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వును సమర్థిస్తూ ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టేసింది. అలాగే.. రాష్ట్ర ప్రభుత్వం తన అభ్యర్థనను ఉపసంహరించుకుని మళ్లీ హైకోర్టునే ఆశ్రయించాలని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. తిరునల్వేలి జిల్లాలోని వల్లియూర్ డైలీ వెజిటబుల్ మార్కెట్ ప్రధాన రహదారిలో ఉన్న పబ్లిక్ ఆర్చ్ ప్రవేశ ద్వారం వద్ద ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి కాంస్య విగ్రహం, నేమ్ బోర్డును ఏర్పాటు చేయాలని తమిళనాడు ప్రభుత్వం భావించింది. అయితే.. అది ప్రభుత్వ స్థలం. పబ్లిక్ ప్లేసుల్లో విగ్రహాలు, నేమ్ బోర్డులు వంటి నిర్మాణాలతో ట్రాఫిక్ ఇబ్బందులు, ప్రజలకు అసౌకర్యం, పైగా భద్రతాపరమైన సమస్యలు తలెత్తవచ్చని అభిప్రాయపడుతూ మద్రాస్ హైకోర్టు నిరాకరించింది. దీనిపై మద్రాస్ హైకోర్టు తీర్పున సవాల్ చేస్తూ.. తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. అక్కడా చుక్కెదురైంది.

# జిఎస్టీతో ముందే వచ్చిన దసరా,దీపావళి

(మొదటి తరువాయి)

మల్లేశ్వరస్వామిని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం మీడియాతో ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడారు. అమ్మవారి ఆలయంలో దర్శన ఏర్పాట్లు- చాలా బాగున్నాయని వివరించారు. దసరా ఏర్పాట్లు బాగా చేసిన కలెక్టర్, ఆలయ సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఆలయ కమిటీలు ఇంకా వేసినట్లు- లేదని, త్వరలో వేస్తారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు ఎంపీ రఘునందన్‌రావు. జీఎస్టీ రూపంలో గతంలో ప్రజలపై విపరీతమైన భారాలు వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మండిపడ్డారు. గతంలో కాఫీ మీద కూడా జీఎస్టీ 28 శాతం ఉండేదని గుర్తుచేశారు. దేశ ప్రజల కోసం పనిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి నిండు నూరేళ్ల ఆయుష్షు ఇవ్వాలని అమ్మవారిని కోరుకున్నానని పేర్కొన్నారు. 4 స్లాబులుగా ఉండే జీఎస్టీని 2 శ్లాబులుగా చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకే దక్కుతుందని ఎంపీ రఘునందన్‌రావు పేర్కొన్నారు.

# ట్రంప్ చర్యలతో ఇంటాబయటా విమర్శలు

(మొదటి తరువాయి)

వర్కౌట్ అవుతుందా అనేది నాకు అర్థం కావడం లేదు. దీంతో అనేక కంపెనీలు ఎక్కువ ఉద్యోగాలను అవుట్‌సోర్సింగ్‌కు ఇచ్చేస్తాయని శశిథరూర్ పేర్కొన్నారు. ఇక, భారత దిగుమతులపై ట్రంప్ పెద్ద మొత్తంలో సుంకాలు విధించడంపైనా థరూర్ మాట్లాడారు. అనేక సమస్యల పరిష్కారానికి సుంకాలు అనేవి ఒక మాయా సాధనంగా ట్రంప్ భావిస్తున్నారన్నారు. ఈ టారిఫ్‌ల నుంచి వచ్చే బిలియన్ డాలర్లతో యూఎస్‌లో నెలకొన్న లోటును పూడ్చాలనేది ఆయన ఉద్దేశమై ఉంటుందన్నారు. అయితే, భారత్‌పై సుంకాల విధింపుతో ఆయనకు ఇక్కడ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైందన్నారు. భారత్‌ను ఉద్దేశిస్తూ తరచూ ట్వీట్లు పెట్టడం, ఆయన సలహాదారుడు నవారో అభ్యంతరకర వ్యాఖ్యలతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అయితే ట్రంప్ విధించిన టారిఫ్‌లు భారత్‌కు కాస్త ఎదురుదెబ్బేనన్నారు. అయితే, ప్రస్తుతం వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు జరుగుతున్న విషయాన్ని గుర్తు చేశారు. త్వరలోనే ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగుపడతాయని తాను భావిస్తున్నట్లు- తెలిపారు. ట్రంప్ కూడా పట్టుదలకు పోయి సాధించేదేమీ ఉండదన్నారు. చివరగా దేశంలోనే ఆయన విర్శలకు గురికాక తప్పదన్నారు. ది

# కేటీఆర్‌కు అరుదైన గౌరవం

(మొదటి తరువాయి)

భవిష్యత్ ఆరోగ్య సంరక్షణపై చర్చించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఈ సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వ్యక్తిగత వైద్యం, డిజిటల్ హెల్త్‌కేర్ ఆవిష్కరణలు, సమీకృత వైద్య సంరక్షణ, ప్రపంచవ్యాప్తంగా మెరుగైన ఆరోగ్య సేవలకు మార్గాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చిస్తారు. ఈ అంతర్జాతీయ కార్యక్రమంలో కేటీ-ఆర్ కీలకోపన్యాసం ఇవ్వనున్నారు. తెలంగాణలో -టె-క్నాలజీ ఆధారిత పాలన, ఆవిష్కరణలతో కూడిన అభివృద్ధి, ఆరోగ్య రంగంలో తీసుకువచ్చిన విధానాలు ప్రపంచ ప్రజలకు ఎంతో విలువైనవిగా ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ఆహ్వానాన్ని కేటీఆర్ అంగీకరించినందుకు టచ్-ఎ-లైఫ్ ఫౌండేషన్ ధన్యవాదాలు తెలిపింది. హెల్త్‌ఫెస్ట్ 2025లో ఆయన భాగస్వామ్యం ఈ వేదికపై అర్థవంతమైన చర్చలకు దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# భారత్-పాక్ యుద్ధాన్ని నేనే ఆపా..

(మొదటి తరువాయి)

చెప్పారు. తాజాగా మరోసారి యూఎన్ జనరల్ అసెంబ్లీలో ప్రకటించారు. భారత్-పాక్ యుద్ధంతో పాటు ఇజ్రాయెల్-ఇరాన్, కాంబోడియా-థాయ్‌లాండ్, కొసోవో-సెర్బియా, కాంగో-రువాండా, ఈజిప్ట్-ఇథియోపియా, ఆర్మేనియా-అజర్‌బైజాన్ యుద్ధాలను ఆపినట్లు చెప్పుకొచ్చారు. ఏ దేశం, ఏ అధ్యక్షుడు, ఏ ప్రధాని యుద్ధాలు ఆపే ప్రయత్నం చేయలేదని.. గతంలో ఎన్నడూ లేనివిధంగా కేవలం ఏడు నెలల్లో ఏడు యుద్ధాలను ఆపినట్లు ట్రంప్ తెలిపారు. దేశాల మధ్య యుద్ధాలను ఆపడం గౌరవంగా భావిస్తున్నానని.. ఐక్యరాజ్య సమితి చేయాల్సిన పనులను తాను చేయాల్సి రావడం బాధాకరమన్నారు.

**యుద్ధాలు ఆపేందుకు చర్చలు జరిపా..**

ఏ విషయంలోనూ ఐక్యరాజ్య సమితి సహాయం చేసేందుకు ప్రయత్నించలేదని.. యుద్ధాలు ఆపేందుకు ఆయా ఆదేశాల నాయకులతో చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు. ఒప్పందం ఖరారులో సహకరానికి యూఎన్ నుంచి ఫోన్ కాల్ కూడా రాలేదన్నారు. ఈ సందర్భంగా భారత్‌పై మరోసారి ట్రంప్ విమర్శలు గుప్పించారు. భారతదేశం, చైనాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేసినందుకు కూడా ఆయన విమర్శించారు. సుంకాలు, అణ్వాయుధాలు, అక్రమ వలసలు అనేక అంశాలను ఆయన ప్రస్తావించారు. రష్యా చమురును కొనుగోలు చేయడం ద్వారా ఉక్రెయిన్‌లో జరుగుతున్న రష్యా యుద్ధానికి చైనా, భారతదేశం నిధులు సమకూరుస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు ఆరోపించారు. నాటో దేశాలు కూడా రష్యా ఇంధనం, రష్యన్ ఇంధన ఉత్పత్తులపై మరిన్ని ఆంక్షలు విధించలేదని ట్రంప్ ఆరోపించారు. ఈ విషయం రెండు వారాల కిందట తనకు తెలిసిందని.. దానిపై తాను సంతోషంగా లేనన్నారు. వారంతా యుద్ధాలకు నిధులు సమకూరుస్తున్నారని.. యుద్ధం ముగించేందుకు రష్యా ఒప్పందం చేసుకునేందుకు సిద్ధంగా లేకపోతే కఠినమైన సుంకాలు విధించేందుకు అమెరికా సిద్ధంగా ఉందన్నారు.

**వ్యాపారానికి అమెరికా ఉత్తమ దేశం..**

ఈ నిర్ణయం చాలా త్వరగా రక్తపాతాన్ని ఆపేస్తుందని తాను నమ్ముతున్నానని.. సుంకాలు ప్రభావవంతంగా ఉండాలంటే.. యూరోపియన్ దేశాలు అదే చర్యలు తీసుకోవాలని, అమెరికాతో కలవాలన్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ బలమైందని.. సరిహద్దులు కూడా బలమైనవని తెలిపారు. సైన్యంతో పాటు స్నేహం సైతం బలమైందని పేర్కొన్నారు. ఇది అమెరికా స్వర్ణయుగమని ట్రంప్ పేర్కొన్నారు. భూమిపై వ్యాపారం చేయడానికి అమెరికా ఉత్తమ దేశమని.. అమెరికాను గతంలో ఎన్నడూ లేని విధంగా గౌరవిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఐక్యరాజ్య సమితిని విమర్శించారు. ఐక్యరాజ్యసమితికి అపారమైన సామర్థ్యం ఉందని నేను ఎప్పుడూ చెబుతూనే ఉన్నానని.. కానీ అది ఆ సామర్థ్యాన్ని చేరుకోవడానికి దగ్గరగా కూడా లేదన్నారు. ఐక్యరాజ్యసమితి ఖాళీగా ఉందని.. యుద్ధాలను అంతం చేయడంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఐక్యరాజ్యసమితిలో పాలస్తీనాకు స్టేట్ హోదా ఇవ్వాలనే ప్రతిపాదనను ట్రంప్ తిరస్కరించారు. గాజాలో యుద్ధం వెంటనే ఆగిపోవాలన్నారు. 20 మంది బందీలను ఎటువంటి ఆలస్యం లేకుండా విడుదల చేయాలన్నారు. ట్రంప్ అధ్యక్షుడు ట్రంప్ తన ప్రసంగాన్ని ప్రారంభించిన సమయంటో టెలిప్రాంప్టర్ సరిగా పని చేయలేదు. టెలిప్రాంప్టర్ లేకుండా మాట్లాడటానికి తనకు అభ్యంతరం లేదని ట్రంప్.. దాన్ని నిర్వహిస్తున్నారో వారు ఇబ్బందుల్లో ఉన్నారని తాను చెప్పగలనని పేర్కొన్నారు.

# ఈసారి జాతరను గొప్పగా చేసుకుందాం

(మొదటి తరువాయి)

పనులపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ఏర్పాటు-చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఆలయ అభివృద్ధి బాధ్యతతో కూడిన భావోద్వేగమని పేర్కొన్నారు. ఈ పనులతో మంత్రి సీతక్కతోపాటు- తన జన్మ ధన్యమైనట్లేనన్నారు. సమ్మక్క- సారలమ్మ ఆశీస్సులతో 2023 ఫిబ్రవరి 6న ఇక్కడినుంచే పాదయాత్ర మొదలు పెట్టా. తెలంగాణకు పట్టిన చీడపీడలను వదిలించేందుకు ఈ గడ్డపై నుంచి అడుగులు వేశాం. ఆనాడు పాలకులు సమ్మక్క - సారలమ్మ ఆలయ అభివృద్ధిపై వివక్ష చూపారు. కానీ, మా ప్రభుత్వం ఎన్ని రూ.కోట్లయినా మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉంది. ఆదివాసులను, పూజారులను, సంప్రదాయ కుటుంబాలను ఇందులో భాగస్వాములను చేస్తున్నాం అని అన్నారు. సమ్మక్క, సారలమ్మ ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. స్థానికుల అభిప్రాయాలు తెలుసుకొనేందుకే ఇక్కడికి వచ్చానని వివరించారు. 100 రోజుల్లో పనులు పూర్తయ్యేలా అధికారులు చూడాలి. రాతి కట్టడాలతోనే నిర్మాణాలు ఉండేలా డిజైన్లు రూపొందించాం. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొనేలా నిర్మాణాల రూపకల్పన చేశాం. జంపన్నవాగులో నీరు నిల్వ ఉండేలా ప్రణాళికలు రూపొందించాలి. రాబోయే వంద రోజుల్లో నిష్ఠతో పనులు పూర్తి చేయాలి. రాతి కట్టడాలే నిర్మిస్తాం. మహా జాతర నాటికి పనులు పూర్తి చేస్తాం. స్థానికుల భాగస్వామ్యం, సహకారంతోనే ఇది సాధ్యం. మహా జాతరకు మళ్లీ వస్తా. ఈసారి జాతరను గొప్పగా చేసుకుందాం అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు మేడారం ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో భాగంగా పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలను సీఎం రేవంత్ తెలుసుకున్నారు. పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మలు. ఆ అమ్మవార్ల ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడింది. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి వనదేవతలను సందర్శిస్తున్నా. ప్రకృతి వైపరీత్యాలనూ తట్టు-కునేలా శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. సంప్రదాయంలో వీసమెత్తు కూడా తేడా రాకుండా ఉండాలనేదే మా అభిమతం. ఆదివాసీ పోరాట చరిత్రను, స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించేలా పనిచేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అలయ అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన ప్రణాళికలు, డిజైన్‌లను అధికారులు పూజారులకు, ఆదివాసీ సంఘాలకు వివరించారు. ఈ ప్రణాళికలపై ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు తెలుసుకున్న సీఎం, వారి ఏకాభిప్రాయం పొందిన తర్వాతనే పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆయన ఆదివాసీల సంస్కృతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు- స్పష్టం చేశారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని, వారి సంప్రదాయాలు, విశ్వాసాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని.. వారి సంప్రదాయంలో ఏమాత్రం మార్పు రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధిని డబ్బులతో కాకుండా భక్తితో చూడాలని, ఈ నమ్మకాన్ని మరింత పెంచేలా పనులు జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పనులు వంద రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని, పనులను పూర్తి చేసే బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. జంపన్న వాగులో నీరు నిల్వ ఉండేలా చెక్‌డ్యామ్‌లు నిర్మించాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఇంకా ఆలయ అభివృద్ధి కోసం ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు- చేయాలని కూడా సూచించారు. తన రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా ఎన్ని-కై-నప్పటి నుంచి అమ్మవార్లను దర్శించుకుంటున్నానని అమ్మవార్ల ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని పేర్కొన్నారు. ఆదివాసీల పోరాటానికి సమ్మక్క, సారలమ్మలు స్ఫూర్తి అని కొనియాడారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని పేర్కొంటూ, వారి సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఐటీడీఏ ప్రాంతాల్లో అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు చెప్పారు. ఏ సంక్షేమ పథకం అయినా ఆదివాసీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్నామని అన్నారు. సమ్మక్క సారక్కల గద్దెల అభివృద్ధి, ప్రాంగణ పునర్నిర్మాణం మా జీవితంలో గొప్ప ఘట్టం. ఆలయ అభివృద్ధికి ఎన్ని కోట్లయినా ప్రభుత్వం మంజూరు చేసేందుకు సిద్ధం. ఈ కార్యక్రమంలో ఆదివాసీలు, పూజారులు, సంప్రదాయ కుటుంబాలందరినీ భాగస్వాములను చేస్తున్నాం అని స్పష్టం చేశారు. మహాజాతరకు ముందే పనులు పూర్తిచేసేలా అధికారులు పగలు, రాత్రి పనిచేయాలని ఆదేశించారు. భక్తితో, సమ్మక్క మాలధారణ చేసినట్లుగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అదే సమయంలో, కేంద్రంపై విరుచుకుపడిన సీఎం రేవంత్ రెడ్డి, కుంభమేళాకు వేలకోట్లు- ఇస్తున్న కేంద్రం, ఆదివాసీ కుంభమేళా మేడారం జాతరకు నిధులు ఎందుకు ఇవ్వడంలేదు? జాతీయ స్థాయిలో మేడారం జాతరకు గుర్తింపు ఇవ్వాలని, నిధులు మంజూరు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాం‘ అని స్పష్టం చేశారు. మహాజాతర సమయంలో తిరిగి వచ్చి, ఈ జాతరను మరింత ఘనంగా నిర్వహిస్తామని భక్తులకు హామీ ఇచ్చారు.చివరగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ పూజారులను సత్కరించారు. అలాగే ఆయన నిలువెత్తు బంగారాన్ని అమ్మవారికి సమర్పించారు.

# కేసీఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు

(మొదటి తరువాయి)

పాలకులు చేసిన 26 వేల కోట్ల అప్పుకు 11.50 శాతం ఉన్న వడ్డీని 8 శాతానికి తగ్గించామని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం క్యాబినెట్ పనిచేస్తున్న తీరును చూసి రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు.ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జిల్లా నాయకులే కాదు.. ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ లో చేరడానికి వస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని, వారి కుటుంబ అవసరాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు- పెట్టారని మండిపడ్డారు. అప్పుల భారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేసేందుకు ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రిని పలుమార్లు కలిశామని చెప్పారు. రాష్ట్ర ప్రజలు ఉప్పు, పప్పు ఏది కొనుగోలు చేసినా పన్ను చెల్లిస్తున్నారని, ఆ పన్నులతోనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర ఖజానాలోని ప్రతి పైసాకు అధికారులు జవాబుదారీగా ఉండాలని సూచించారు. ఉద్యోగులు సకల జనుల సమ్మె చేసి ప్రత్యేక రాష్ట్రం కోసం కృషి చేస్తే గత పాలకులు ఉద్యోగులకు సంబంధించిన రూ.15 వేల కోట్ల బకాయిలు చెల్లించలేదని వెల్లడించారు. తమప్రభుత్వం రాగానే నెలకు రూ.700 కోట్ల చొప్పున ఉద్యోగుల బకాయిలు చెల్లించుకుంటూ వస్తున్నామని వివరించారు. పదేండ్లలో రాష్ట్రంలో ఒక బడి, రోడ్డు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రజలకు దక్కలేదన్నారు. గోదావరిపై లక్ష కోట్లు- అప్పు తెచ్చి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని వివరించారు.

# మిషన్ భగీరథతో 42వేల కోట్లు వృధా

(మొదటి తరువాయి)

కార్యాలయంలో 82 మంది లబ్ధిదారులకు మంగళవారం కల్యాణలక్ష్మి, షాది ముభారక్ చెక్కులను మంత్రి వివేక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అక్రమ కేసులు, అక్రమ అరెస్టలతో కేసీఆర్ రాచరిక పాలన సాగించాడని విమర్శించారు. పదేండ్లలో రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల్లో ముంచాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.8లక్షల కోట్ల అప్పుకు నెలకు రూ.5 వేల కోట్ల వడ్డీ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. కేసీఆర్ తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో కేవలం బీఆర్ఎస్ లీడర్లకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశానని తెలిపారు. 9 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 17 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని తెలిపారు.

# కోల్‌కతాలో కుంభవృష్టి

(మొదటి తరువాయి)

కోల్‌కతాలోని తంతానియాలో 195 మీ.మీ వర్షపాతం నమోదైందని తెలిపింది. తెల్లవారుజామున 2,30 గంటల నుంచి 5.30 గంటల మధ్యే ఎక్కువ వర్షపాతం నమోదయిందని పేర్కొంది. వర్షాల కారణంగా బుధ, గురువారాల్లో రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించారు. దీంతో దసరా సెలవులు రెండు రోజుల ముందే ప్రారంభమయ్యాయి. ఈ నెల 26 నుంచి దసరా సెలవులను ఇప్పటికే ప్రకటించారు. రైల్వే ట్రాక్‌లు పూర్తిగా నీటితో నిండిపోవడంతో మెట్రో సర్వీస్‌తో పాటు, హౌరా, కొల్‌కతా టెర్మినల్ స్టేషన్లకు రైలు సేవలను నిలిపివేశారు. విమాన ప్రయాణం కూడా తీవ్రంగా ప్రభావితమైంది. కనీసం 30 విమానాలు రద్దు చేశారు. మరో 31 విమానాలు ఆలస్యంగా నడిచాయి. కాగా, సోమవారం ఈశాన్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 25 నాటికి ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది.

## 2025 సెప్టెంబర్ 24, బుధవారం తెలుగు పంచాంగం




**మాసం - పక్షం**
ఆశ్వయుజ మాసం, శుక్లపక్షం
**తిథిజి**
తృతీయ: Sep 24 4:51 AM - Sep 25 7:06 AM
**నక్షత్రం**
చిత్ర: Sep 23 1:40 PM - Sep 24 4:16 PM
స్వాతి: Sep 24 4:16 PM - Sep 25 7:08 PM
**శుభ సమయాలు**
బ్రహ్మ ముహూర్తం: 4:33 - 5:21 AM
అమృతకాలం: 9:10 - 10:56 AM
అభిజిత్ ముహూర్తం: Nil
**అశుభ సమయాలు**
యమగండం: 7:38 -9:08 AM
గులికా: 10:38 AM - 12:08 PM
రాహుకాలం: 12:08 - 1:37 PM
దుర్ముహూర్తం: 11:44 AM - 12:32 PM
వర్జ్యం: 10:32 PM - 12:19 AM

## మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్‌ను కలిసిన మిథులనగర్ బాధితులు



**గాజులరామారం, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గాజులరామారం డివిజన్‌లోని మిథులనగర్‌లో ఇటీవల హైడ్రా అక్రమ కట్టడాల కూల్చివేతతో నిరాశ్రయులైన బాధితులు ఈరోజు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్‌ను కలిశారు. వారి ఆవేదనను వినిన శ్రీశైలం గౌడ్ గారు, బాధితులకు న్యాయం జరిగేలా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబాలు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్టీఐ కార్యకర్త అష్రఫ్ సోదరుడి మృతి

● -కుట్ర కోణంపై అనుమానాలు
● -పూర్తి స్థాయి విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఆర్టీఐ రక్షక్ సంస్థ




**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆర్టీఐ రక్షక్ సంస్థ గౌరవ అధ్యక్షుడు మహమ్మద్ అష్రఫ్ సోదరుడు అనుమానాస్పద రీతిలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న సమయంలో ఐచర్ వాహనం వెనుక నుంచి ఢీకొనగా అష్రఫ్ ఒకవైపు పడిపోయి గాయపడగా, అదే సమయంలో ఎదురుగా వచ్చిన వాహనం కింద పడి ఆయన సోదరుడు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. ఈ ఘటనపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. "ఒకేసారి రెండు వాహనాలు ఎదురెదురుగా వచ్చి ఢీకొనడం అనేది సాధారణ ప్రమాదంగా కనిపించదు" అని అష్రఫ్ పేర్కొన్నారు. ఇటీవల ఆయన సమాచార హక్కు చట్టం కింద రాష్ట్ర సమాచార హక్కు కమిషన్‌కు వేలకొద్దీ అప్లికేషన్లు సమర్పించగా, ఒకే రోజు 980 కేసుల విచారణ జరగడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో సంఘవిద్రోహ శక్తులు కుట్ర పన్నే అవకాశముందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై ప్రభుత్వం పూర్తి స్థాయి విచారణ జరిపించాలని, ఆర్టీఐ కార్యకర్తలకు రక్షణ కల్పించాలని ఆర్టీఐ రక్షక్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్టీఐ సతీష్ డిమాండ్ చేశారు. "సమాజానికి మేలు చేసే కార్యకర్తలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది" అని ఆయన పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఆయుర్వేద సేవలు ప్రజలందరికీ అందుబాటులో ఉండాలి

● జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచన



**కరీంనగర్, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రభుత్వ ఆయుర్వేద వైద్య సేవలను ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి పిలుపునిచ్చారు. ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా రామ్‌నగర్‌లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఆయుర్వేద మందులు పంపిణీ చేశారు. కలెక్టర్ ఆయుర్వేద ఔషధాల ప్రదర్శనను, వివిధ ఔషధ మొక్కలను పరిశీలించారు. యోగా కేంద్రంలో యోగాసనాల ప్రదర్శనను వీక్షించారు. అనంతరం ఆసుపత్రిని సందర్శించి పలు సూచనలు చేశారు. ఆరోగ్య మహిళ సహా ప్రభుత్వ ఉచిత వైద్య సేవలు, ఔషధాల వివరాలను స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. ఆయుష్ శాఖ అందిస్తున్న సేవలను ప్రజలకు అవగాహన కలిగించేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. గర్భిణీలకు సాధారణ ప్రసవానికి మేలు చేసే యోగాసనాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఆసుపత్రి ఆవరణను శుభ్రంగా ఉంచి మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. వెంకటరమణ, యునాని సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా. యసబ్ సుల్తానా, డి.పి.ఎం శ్రీ జి. ప్రవీణ్ కుమార్, ఆర్. నీరజ పాల్గొన్నారు.

## ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు కోరుతూ వినతి

● కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు ఎస్.జి.టి.యు ప్రతినిధులు వినతిపత్రం



**కరీంనగర్, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు కల్పించాలని ఎస్.జి.టి.యు రాష్ట్ర ప్రతినిధులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. 2009 విద్యా హక్కు చట్టం, 2010 ఎన్‌సీటీఈ నోటిఫికేషన్ ప్రకారం 2010కి ముందు నియామకమైన ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఏకీకృత సర్వీస్ నిబంధన, ఉపాధ్యాయ-విద్యార్థి నిష్పత్తి, హెచ్‌ఎం పోస్టుకు కామన్ సీనియారిటీ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు హక్కు తదితర అంశాలపై చర్చించారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, ఓటు హక్కు కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మిగతా అంశాలను కేంద్ర విద్యా శాఖ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఊకంటి విజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు గోనె సత్యం, తుల సుధాకర్ రావు, కమిటీ సభ్యులు ఐల రవీందర్, శ్రీనివాస్, అరవింద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రి దేవిగా అమ్మవారి దర్శనం

● శ్రీభక్త మార్కండేయా దేవాలయంలో దేవినవరాత్రి ఉత్సవం



**ఆమనగల్లు, సెప్టెంబర్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దేవినవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు శ్రీభక్త మార్కండేయా దేవాలయంలో అమ్మవారు శ్రీ గాయత్రి దేవిగా అలంకరించబడి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు విజ్ఞయ్ శర్మ ఆధ్వర్యంలో గుజ్జరి స్రవంతి ప్రవీణ్ కుమార్ దంపతులు కుంకుమ అర్చన, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాదం పంపిణీ జరిగింది. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఎంగలి బాలకిష్టయ్య, కార్యదర్శి అవ్వారి శివలింగం, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి చెరుకు రవి, మహిళ సంఘం అధ్యక్షురాలు అప్పం అలివేలు, ఇతర సంఘ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## "మీ చెమట చుక్కలో నేనుంటా"

● - ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**దామరచర్ల, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
దామరచర్ల మండలంలోని వీర్లపాలెం గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి శ్రీ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలతో "మాట మంతి" కార్యక్రమంలో పాల్గొని, వారి సమస్యలు, అభిప్రాయాలు నేరుగా విన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మీరు కష్టపడే చెమట చుక్కలో నేనుంటా. గత పాలకులు యాదాద్రి పవర్ ప్లాంట్ విషయంలో ప్రజలకు ఎన్నో అబద్ధపు హామీలు ఇచ్చారు. హామీలను కాలం వెళ్లదీసేందుకు ఉపయోగించి మోసం చేశారు. కానీ నేను వారిలా కాదు. నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు నిజం తోనే బ్రతుకుతా, నిజం తోనే చస్తా. అబద్ధం నా చరిత్రలో లేదు," అని స్పష్టంగా పేర్కొన్నారు. 'స్థానికులుగా మీరు ఎదుర్కొంటున్న సమస్యలను నేను అర్థం చేసుకుంటున్నాను. ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్లాంట్ విషయంలో పోరాడతా. నా నినాదం - అందరూ బాగుండాలి, అందులో బిఎల్‌ఆర్ ఉండాలి," అని ప్రజలతో తన అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఎల్‌ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఎమ్మెల్యే నిబద్ధతను ప్రశంసిస్తూ, తమ సమస్యలపై స్పందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## గాయత్రీ దేవి అవతారంలో అమ్మవారి దర్శనం

● ఎలిగేడు సాయిబాబా ఆలయంలో భక్తుల సందడి



**ఎలిగేడు, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు దుర్గామాత "గాయత్రీ దేవి" అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ముక్త, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలతో ప్రకాశించే ఐదు ముఖాలతో, చేతుల్లో శంఖం, చక్రం, గద, అంకుశం ధరించి అమ్మవారు భక్తుల మనసులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు సుజీత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. "అమ్మవారి దయవల్ల ప్రజలందరూ బాగుండాలి" అంటూ అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొందారు.


## నానో యూరియా ప్లస్ వాడకంతో అధిక దిగుబడి




**ఎలిగేడు, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నానో యూరియా ప్లస్ వాడకంతో పంటలకు అధిక ప్రయోజనాలు చేకూరుతాయని ఎలిగేడు మండల వ్యవసాయ అధికారి ఉమాపతి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో రైతులకు యూరియా బస్తాలను పంపిణీ చేశారు. ధూళికట్ట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా 450 బస్తాల యూరియా, సుల్తానాపూర్ గ్రామంలో 340 బస్తాలు, బుర్హాన్ మియాపేటలో 225 బస్తాల యూరియా అవసరానికి అనుగుణంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. ఖరీఫ్ పంటల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అందించామని పేర్కొన్నారు. యూరియాకు బదులుగా నానో యూరియా ప్లస్‌ను పిచికారి రూపంలో వాడితే అధిక దిగుబడి సాధించవచ్చని సూచించారు. ఇది పంటల ఆరోగ్యానికి మేలు చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, సీఈఓ విక్రమ్, ఏఈఓలు సురేష్, గణేష్, శరణ్య, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

● -ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు
● -నాయకులతో సమావేశం, నవరాత్రి ఆహ్వానం



**శంభీపూర్, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కాలనీ సభ్యులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. పలు సమస్యల పరిష్కారంపై విన్నవించగా, ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని ఎమ్మెల్సీ రాజు తెలిపారు. అనంతరం నవరాత్రి వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వానించారు.

# అన్నం పెట్టే రైతుకు బస్తా యూరియాఇవ్వలేని పాలకులు

## : సిపిఐ




**వనపర్తి,సెప్టెంబర్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):** అన్నం పెట్టే రైతుకు బస్తా యూరియా ఇవ్వలేని పాలకులు దేశాన్ని ఏలటం రైతుల దురదృష్టకరమని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ విమర్శించారు. ఆదివారం జిల్లాలో యూరియా కొరతకు నిరసనగా వనపర్తి ఎమ్మార్వో ఆఫీస్ ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రైతుకు యూరియా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్వో రమేష్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు పృథ్వీనాదం అధ్యక్షతన జరిగిన సభ జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రాలకు యూరియా సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్రానిదే అన్నారు. తెలంగాణ అడిగిన యూరియా ఇచ్చి ఉంటే రైతులకుఇన్ని కష్టాలు వచ్చేవి కావన్నారు. వరి పంటకు రెండో విడత యూరియా వేసే సమయం దాటి పోతోందన్నారు. సకాలంలో వేయకపోతే దిగుబడి తగ్గుతుందన్నారు.. రైతులు ఉచితంగా యూరియా ఇమ్మనటం లేదనిడబ్బులు పట్టుకొని క్యూలో ఉదయం నుంచి రాత్రి వరకు నిలబడ్డా ఇవ్వకపోవడం కేంద్రపాలకుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అన్నారు. సుమారు 45 రోజుల నుంచి పిఏసిఎస్ లు, ప్రైవేట్ డీలర్ల వద్ద బస్తా యూరియా కోసం క్యూ లైన్ లో పనులు వదులుకొని తిండి తిప్పలు లేకుండా పంపిణీ కేంద్రాల చుట్టూ రైతులు తిరుగుతున్నారన్నారు. కేంద్రం తెలంగాణ జిల్లాలో గణపురం గోపాల్పేట అమరచింత ఆత్మకూరు పానగల్లు అన్నిచోట్ల రైతులు రోడ్ ఎక్కుతున్నా పాలకుల్లో చలనం లేదన్నారు. టోకెన్లు ఇచ్చిన 15 రోజులకు కూడా యూరియా ఇవ్వటం లేదన్నారు. ఇదిగో వస్తుంది అదిగో వస్తుందని చెప్పడం తప్ప యూరియా పూర్తిస్థాయిలో రైతులకు అందించింది లేదన్నారు. యూరియా కొరత తీర్చకుంటే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, శ్రీరామ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జే. చంద్రయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పృథ్వీనాదం, వనపర్తి పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, మాజీ సహాయ కార్యదర్శి ఎర్రకురుమయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేష్,ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్ శిరీష, వంశీ, జ్యోతి, సుప్రియ, బాలస్వామి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ నేత బండి రమేష్ పర్యటన

• సఫదర్ నగర్‌లో మౌలిక సదుపాయాలపై చర్చ



**కూకట్పల్లి, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బస్తీ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ మంగళవారం అల్లాపూర్ డివిజన్ సఫదర్ నగర్ ఏ, బి, సి, ఈ బ్లాక్‌లలో విస్తృతంగా పర్యటించారు.త్రాగునీరు, రహదారులు, డ్రైనేజీ, వీధిదీపాలు, సుందరీకరణ, మొక్కల నాటింపు వంటి మౌలిక సదుపాయాలపై స్థానికులతో చర్చించారు. డ్రైనేజీ సమస్యలపై వాటర్ వర్క్స్ జి.ఎం.తో పాటు సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, హుస్సేన్, వాజిద్ పాషా, మొయినుద్దీన్, విట్టల్ రెడ్డి, జమీర్, సుధాకర్ రెడ్డి, అబ్దుల్లా, నజీర్, షఫీ, కనకయ్య, జఖీర్, రఫీ, కరీం, ఇమ్రాన్, గోపాల్ రెడ్డి, పల్లపు వేణు, మోయిజ్, యాదగిరి, సాయి తులసి తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠధామ అభివృద్ధిపై ఎమ్మెల్యే వివేకానంద్ దృష్టి

• చివరి మజిలీ గౌరవప్రదంగా నిర్వహించేందుకు చర్యలు



**చింతల్, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భగత్ సింగ్ నగర్ వైకుంఠధామ అభివృద్ధిపై బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. గత పన్నెండేళ్లలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి చేసిన వైకుంఠధామల్లో భగత్ సింగ్ నగర్ స్మశాన వాటికకు మరింత మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.చెట్ల తొలగింపు, నీటి సౌకర్యం, స్నానాల గదులు, కాపలాదారుడి గది, దహన వాటిక, వాహన పార్కింగ్, గ్యాలరీ వంటి వసతులతో చివరి మజిలీ గౌరవప్రదంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ కిష్టప్ప, డీఈ విశాలాక్షి, ఏఈలు అశోక్ కుమార్, నాగరాజు, కార్పొరేటర్ రషీదా మహమ్మద్ రఫీ, కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు, స్థానిక నాయకులు, వాసులు పాల్గొన్నారు.

## హలో జర్నలిస్ట్... చలో కందుకూరు


-టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మూడవ మహాసభను జయ ప్రదం చేద్దాం.
-టిడబ్ల్యూజేఎఫ్ డివిజన్ కార్యదర్శి నరేష్ పిలుపు



**షాద్ నగర్ సెప్టెంబర్ 23( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** : జర్నలిస్టుల ఐక్యతను, వృత్తి గౌరవాన్ని మరింత బలపరచాలంటే సంఘటితంగా ఉండాలని టిడబ్ల్యూజేఎఫ్ డివిజన్ కార్యదర్శి నరేష్ అన్నారు. షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని సమావేశాన్ని నిర్వహించారు. జర్నలిస్టుల సమస్యలు, భవిష్యత్తు సంక్షేమ పథకాలు, నైతిక విలువల పరిరక్షణలపై చర్చకు వేదికగా నిలుస్తుంది. జర్నలిస్టుల సమస్యలు.. జర్నలిస్టుల భద్రత మరియు హక్కులు,వేతనాల సమర్థత మరియు ఉద్యోగ భద్రత,వృత్తి నైతికత మరియు సమాజంపై బాధ్యతల పరిరక్షణ,తదితర అంశాలను చర్చించేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి భారీగా తరలిరావాలని పిలునిస్తున్నారు. హలో జర్నలిస్టు... చలో కందుకూరు..అంటూ జర్నలిస్టులందరినీ సమూహబద్ధంగా పాల్గొన్నారు. మన ఐక్యతను,శక్తిని చాటుదామని పిలుపునిచ్చారు. మహాసభలో పాల్గొనడం ద్వారా జర్నలిస్టులు తమ సమస్యలను సమగ్రంగా చర్చించుకోవచ్చు. ప్రభుత్వ ప్రతినిధుల ముందు వృత్తి పరిస్థితులను ముందుగా తెలియజేయవచ్చును. జర్నలిస్టుల ఐక్యతే వారి శక్తి,ఈ మహాసభలో పాల్గొని సమస్యలపై ఏకమై మాట్లాడితే, భవిష్యత్తులో వృత్తి మరింత బలపడుతుంది. ఈ సమావేశంలో టీ డబ్ల్యూ జె ఎఫ్ కార్యదర్శి డివిజన్ నరేష్, టీ డబ్ల్యూ జె ఎఫ్ నాయకులు రాకేష్, భైరమోని మహేష్, సాయి నాథ్ రెడ్డి, ఇక్బల్, కృష్ణ, ఎస్బి బాలు, దిర్శనం శంకర్,వానరసి జగన్, రవి తేజ,మల్లేష్, నరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీ హక్కుల కోసం భేరి

• 26న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ సమ్మేళనం



**వనపర్తి సెప్టెంబర్23( నీలగిరి ఎక్స్ ప్రెస్):** లంబాడీల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 26న వనపర్తిలో "లంబాడీ భేరి" నిర్వహించనున్నారు. ఈ భేరికి లంబాడీలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ మేరకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన స్వగృహంలో జరిగిన సన్నాహక సమావేశంలో పాల్గొని మద్దతు ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ – లంబాడీల రిజర్వేషన్లను తొలగించే కుట్ర కాంగ్రెస్ పార్టీ చేస్తున్నదని, ఇది సహించబోమని హెచ్చరించారు. ఆదివాసులతో తమ పోరాటం విరుద్ధం కాదని, కానీ ఎస్.టి. జాబితా నుండి లంబాడీలను తొలగించాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు.లంబాడీల అభివృద్ధి కోసం కేటాయించిన పలు సంక్షేమ పథకాలను గుర్తుచేసిన నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీల నోటికాడి ముద్దను లాక్కోవాలని చూస్తోందని విమర్శించారు. లంబాడీల న్యాయమైన పోరాటానికి బీఆర్ఎస్ పూర్తి మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు.ఈ సన్నాహక సమావేశంలో జిల్లా ఎస్.టి. సెల్ అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయక్, మాజీ ఎం.పి.పి. కృష్ణా నాయక్, జాత్రు నాయక్, నారాయణ నాయక్, టీక్యా నాయక్, గోపాల్ నాయక్, పీన్యా నాయక్, రమేష్ నాయక్, శ్రీను నాయక్, రాజ్‌కుమార్ నాయక్, గోవిందు నాయక్, పెద్దమందడి కృష్ణా నాయక్, శక్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు వృత్తి విద్యపై ఇంటర్న్ షిప్

• క్యాడ్ క్యాట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ



**నల్లగొండ సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )** దసరా సెలవుల్లో భాగంగా నల్లగొండ పట్టణ కేంద్రంలోని క్యాడ్ క్యాట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో తిప్పర్తి మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల విద్యార్థులకు వృత్తి విద్య పై పది రోజులపాటు నిర్వహించనున్న ఇంటర్నెట్ షిప్ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తి విద్య నేర్చుకునే విద్యార్థులకు సాధారణ పాఠశాల రోజులతో పాటు సెలవు దినాలలో ప్రత్యేక శిక్షణ అందించడం ద్వారా వారిలో నైపుణ్యత మరింత పెంపొందే అవకాశం ఉందన్నారు. ఇందులో భాగంగా క్యాడ్ క్యాట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు 10 రోజులపాటు వృత్యంతర శిక్షణ అందించి శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున విద్యార్థులు సెలవుల్లోని సమయాన్ని శిక్షణ కోసం కేటాయించి సద్వినియోగం చేసుకొని విద్యలో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఏ అపర్ణ , ఒకేషనల్ ట్రైనర్ తేజ వర్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వనపర్తి విద్యాభివృద్ధికి సీఎం అంగీకారం

• ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవ



**వనపర్తి, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వనపర్తి నియోజకవర్గంలో విద్యాసంస్థల బలోపేతానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగీకారం తెలిపారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వినతిపై పలు గురుకుల పాఠశాలలకు సొంత భవనాల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.పాలిటెక్నిక్ కళాశాల పునరుద్ధరణ, వసతి గృహాల అభివృద్ధితో పాటు బాలురు –బాలికల గురుకుల పాఠశాలలు, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలకు సొంత భవనాల నిర్మాణానికి త్వరలో ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## జ్యుడీషియల్ ఫీల్డ్ అసిస్టెంట్‌గా గణేష్ గౌడ్ ఎంపిక



**ఉప్పునుంతల, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఉప్పునుంతల మండల కేంద్రానికి చెందిన గణేష్ గౌడ్, నాగర్‌కర్నూల్ జిల్లా కోర్టులో ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. రాష్ట్ర హైకోర్ట్ నోటిఫికేషన్ ద్వారా వేల మంది పోటీలో పురుషుల విభాగంలో ఒక్క పోస్టుకు అర్హత సాధించాడు. ప్రస్తుతం నాంపల్లి క్రిమినల్ కోర్టులో సబార్టినెట్‌గా విధులు నిర్వహిస్తున్న గణేష్ గౌడ్‌కు తల్లిదండ్రులు, భార్య, గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

## బిఆర్ఎస్ కార్యకర్త అరెస్టును ఖండించిన ఉప్పల వెంకటేశ్

• విజేష్ నాయక్‌కు అండగా నాయకుల సంఘీభావం



**ఆమనగల్, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన కారణంగా బిఆర్ఎస్ కార్యకర్త విజేష్ నాయక్‌ను పోలీసులు అరెస్టు చేయడాన్ని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ తీవ్రంగా ఖండించారు. ఆమనగల్ మున్సిపల్ అధ్యక్షుడు పత్యా నాయక్, పార్టీ నాయకులతో కలిసి కార్యకర్తకు అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్, మాజీ ఎంపీటీసీ కుమార్, సీనియర్ నాయకులు మహేష్, వరకుప్పల గణేష్, శంకర్, విక్రమ్, కిషోర్, నాగిళ్ల జగన్, జ్యోతయ్య, కటికల శేఖర్, దారమోని గణేష్, రమేష్ గౌడ్, శేఖర్, సతీష్, విమల, లలిత తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా 14వజాతీయ మహాసభలను జయప్రదం చేయండి

• ఐద్వ తిప్పర్తి మండల కమిటీ



**తిప్పర్తి ,సెప్టెంబర్ 23 నీలగిరి (ఎక్స్ ప్రెస్)**
ఐద్వా 14వ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని ఐద్వా మహిళా సంఘం తిప్పర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించి డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఐద్వా తిప్పర్తి మండల కార్యదర్శి జంజరాల ఉమ మాట్లాడుతూ అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం 14వ జాతీయ మహాసభలు 2026 జనవరి 25 నుండి 28 తేదీలలో హైదరాబాద్ వేదికగా నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభలకు దేశవ్యాప్తంగా 1000 మంది ప్రతినిధులతో జాతీయ మహాసభలు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి జాతీయ అంతర్జాతీయ మహిళా నాయకులు పాల్గొని మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పైన రానున్న కాలంలో చేయబోయే పోరాటాల గురించి ప్రణాళిక రూపొందించుకొని ఇప్పటివరకు ఐద్వా సంఘం చేసినటువంటి కార్యక్రమాల మీద సమీక్ష నిర్వహించుకోవడం జరుగుతుంది మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడం కోసం ఐద్వా మహిళా సంఘం నిరంతరం కృషి చేస్తుందని ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి అనేక చట్టాలను అమలు పరచడంలో లోపం జరిగినప్పుడు ఐద్వా మహిళా సంఘం ప్రతికటిస్తుందని మహిళల మీద దాడులు దౌర్జన్యాలు జరిగినప్పుడు వాటి నుండి మహిళలను రక్షించడం కోసం ఐద్వా సంఘం నిరంతర కార్యక్రమం నిర్వహిస్తుందని ఈ జాతీయ మహాసభల్లో మహిళలకు రక్షణ చట్టాలు తేవాలని ప్రస్తుతం ఉన్న చట్టాలను ఏ రకమైనటువంటి రాజకీయ ఆర్థిక వత్తులు లేకుండా అమలు చేయాలని మహిళలపై జరుగుతున్న దాడుల్ని అరికట్టడం కోసం ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఇకనైనా మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఈ సమాజంలో ముఖ్యపాత్ర పోషించాలని వారన్నారు మహిళలు దేంట్లో తక్కువ కాదని ప్రతి రంగాలలో రాణిస్తున్నామని అలాంటి మహిళలను చిన్న చూపు చూడడం సరైనది కాదని మహిళలు చైతన్యవంతులు కావాలని మహిళా చైతన్యవంతురాలు అయితే కుటుంబం చైతన్యవంతం అవుతుందని తద్వారా దేశం అభివృద్ధి పదంలో నడుస్తుందని వారన్నారు ఈ కార్యక్రమంలో ఐద్వా తిప్పర్తి మండల అధ్యక్షురాలు మాలె భార్గవి ,ఐద్వా మండల నాయకురాలు బీమగాని విజయలక్ష్మి, పోకల ఝాన్సీ, పద్మ, మల్లమ్మ ,పూలమ్మ ,రాములమ్మ, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ బలోపేతమే లక్ష్యం

•ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ



**కరీంనగర్, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో రాష్ట్ర విద్యా శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర అధ్యక్షుడు శనిగరపు రజనీకాంత్, కార్యదర్శి టి. నాగరాజు, మాజీ నాయకుడు మిల్కూరి వాసుదేవరెడ్డి తదితరులు ప్రభుత్వ విద్య నిర్లక్ష్యం, స్కాలర్షిప్ బకాయిలపై ఆవేదన వ్యక్తం చేశారు.విద్యాశాఖకు మంత్రి నియామకం చేయాలని, ఐటీఐ ప్రవేశాలు పునరుద్ధరించాలని, పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ ఇల్లు రద్దును ఖండించిన ఉప్పల వెంకటేష్



**ఆమనగల్, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన తర్వాత రద్దు చేసి, డబ్బులు తిరిగి ఇవ్వాలని ఒత్తిడి చేయడాన్ని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తీవ్రంగా ఖండించారు. స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు.కల్వకుర్తి నియోజకవర్గంలో రద్దు చేసిన ఇళ్లకు మళ్లీ అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు పత్యా నాయక్, బిఆర్ఎస్ నేతలు నిరంజన్, వెంకటయ్య, కుమార్, మహేష్, గణేష్, శంకర్, విక్రమ్, కిషోర్, జగన్, జ్యోతయ్య, శేఖర్, లలిత తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ విద్యార్థులకు వృత్తి విద్యపై ఇంటర్న్ షిప్

• క్యాట్ క్యాట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ



**నల్లగొండ సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
దసరా సెలవుల్లో భాగంగా నల్లగొండ పట్టణ కేంద్రంలోని క్యాడ్ క్యాట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో తిప్పర్తి మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల విద్యార్థులకు వృత్తి విద్య పై పది రోజులపాటు నిర్వహించనున్న ఇంటర్నెట్ షిప్ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తి విద్య నేర్చుకునే విద్యార్థులకు సాధారణ పాఠశాల రోజులతో పాటు సెలవు దినాలలో ప్రత్యేక శిక్షణ అందించడం ద్వారా వారిలో నైపుణ్యత మరింత పెంపొందే అవకాశం ఉందన్నారు. ఇందులో భాగంగా క్యాడ్ క్యాట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు 10 రోజులపాటు వృత్యంతర శిక్షణ అందించి శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున విద్యార్థులు సెలవుల్లోని సమయాన్ని శిక్షణ కోసం కేటాయించి సద్వినియోగం చేసుకొని విద్యలో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఏ అపర్ణ , ఒకేషనల్ ట్రైనర్ తేజ వర్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**నర్సంపేట సెప్టెంబర్ 23 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
ఖానాపురం మండల పరిధిలోని రంగాపురం లో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు రెండవ రోజు నేత్రపర్వంగా జరిగాయి. మంగళవారం అర్చకులు అమ్మవారిని గాయత్రీ దేవి రూపంలో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా దుర్గామాత భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రొద్దుటూరి వాసుదేవు గుప్త ధర్మపత్ని రమాదేవి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హెపటైటిస్ వ్యాక్సినేషన్ విజయవంతం

• పరిశీలించిన కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, సెప్టెంబర్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఎన్విహెచ్పిపిలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రులు, మెడికల్ కళాశాలల్లో పనిచేస్తున్న వైద్య సిబ్బందికి హెపటైటిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. సోమ, మంగళవారాల్లో జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు.

# కొండారెడ్డిపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ, కేవీన్ రెడ్డి, కృష్ణారెడ్డి





**వంగూరు, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కె.వి.ఎన్. రెడ్డి, ముఖ్యమంత్రి సోదరుడు కృష్ణారెడ్డి పాల్గొన్నారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వ పాలనలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ప్రజలకు మేలు చేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# దసరా ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

● అవాంఛనీయ ఘటనలు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: ఎమ్మెల్యే నారాయణరెడ్డి



**ఆమనగల్లు, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
దసరా, నవరాత్రి పండుగలను పురస్కరించుకొని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, సీఐ జానకిరామ్ రెడ్డి, ఎస్ఐ వెంకటేష్, మున్సిపల్ ఏ.ఇ.లతో కలిసి పలు సూచనలు చేశారు.రావణ దహనం సందర్భంగా గాంధీ విగ్రహం నుండి జూనియర్ కళాశాల వరకు దుర్గామాత ఊరేగింపు జరుగుతుందని తెలిపారు. ఊరేగింపు మార్గంలో గుంతలు పూడ్చడం, లైటింగ్, బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయా వార్డుల్లో విద్యుత్ దీపాల ఏర్పాటుపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచనలు చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మబండ స్మశానవాటిక అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**ఆల్విన్ కాలనీ, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
124 డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ హిందూ స్మశానవాటిక అభివృద్ధి పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.హెచ్.ఎం.సి అధికారులతో కలిసి పరిశీలించారు. సుమారు ?50 లక్షలతో బర్నింగ్ ఫ్లాట్‌ఫారం, టాయిలెట్ బ్లాక్‌బీ ?1 కోటి నిధులతో సిట్టింగ్ గ్యాలరీ, పూజగది, సెక్యూరిటీ రూమ్, కాంపౌండ్ వాల్ నిర్మాణం జరుగుతోంది.పనులను నాణ్యత ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కార్పొరేటర్ తెలిపారు. అంతిమయాత్రలో ఇబ్బంది లేకుండా అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సమ్మారెడ్డి, జి.రవి, మల్లేష్, షౌకత్ అలీ మున్నా, ముజీబ్, అగ్రవాసు, మహేష్, సిద్దయ్య, ఏ.ఇ. శ్రావణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రభుత్వ భూమి సర్వే



**లింగాల, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బాకారం గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో ప్రభుత్వ భూమిని సర్వే చేయాలని ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ఆదేశించగా, ఆర్ఐ అనిల్ కుమార్, సర్వేయర్ రాంబాబు సమక్షంలో సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఎల్లికంటి కాశన్న, బాలస్వామి, మల్లేష్, తిరుపతి రెడ్డి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి మోడల్ నియోజకవర్గం గా తీర్చిదిద్దుతా

• మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి






**నల్లగొండ ,సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నల్లగొండ నియోజక వర్గ ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం నల్గొండ మర్రిగూడ బైపాస్ రోడ్డు లోని ఎంఎన్ఆర్ గార్డెన్ లో నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూనల్లగొండ గడ్డా కాంగ్రెస్ కు అడ్డా-నిజమైన కార్యకర్తలే పార్టీకి బలం అని వ్యాఖ్యానించారు నల్లగొండ నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి మోడల్ నియోజకవర్గం నియోజకవర్గం గా తీర్చిదిద్దుతానని నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పార్టీ బలోపేతం అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు కాంగ్రెస్ పార్టీ పాదయాత్రలతో, ప్రజా చైతన్యంతో ఏర్పడిన ప్రభుత్వం అని నేడు ప్రతి వర్గానికి అండగా నిలుస్తుంది అని గుర్తు చేశారు భవిష్యత్తు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగర వేయాలని ప్రతి కార్యకర్త కృషి చేయాలని ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకు చేర్చే బాధ్యత కార్యకర్తల అని సూచించారు రైతులకు 2027 లోపు నూతన టెక్నాలజీ తోఎస్ ఎల్ బి సి సొరంగం పూర్తిచేసి సాగు ,తాగు నీరు అందించేలా నిబద్ధతతో కృషి చేస్తున్నానని ప్రజల ఆకాంక్షల కు అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు 30 ఏళ్ల గతంలో అక్కున చేర్చుకున్న కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ,మాజీ జడ్పిటిసి లు వంగూరి లక్ష్మయ్య ,నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్ ,ఆనూపరెడ్డి , జూకూరి రమేష్ ,రాజారెడ్డి, గోలి జగ్గారెడ్డి ,భారత వెంకటేశం కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్రీడలతో యువతలో ఉత్సాహం





- కల్వకుర్తి సీఐ.నాగార్జున..
- జిల్లా యువజన అధికారి కోటా నాయక్

**కల్వకుర్తి, సెప్టెంబర్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం అలాగే మై భారత్ జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలు స్థానిక జై ప్రకాశ్ నగర్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలురు ఇంటర్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు కబడ్డీ,వాలీబాల్,ఖోఖో,పరుగుపందెం పోటీలు నిర్వహించడం జరిగింది . పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది . కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి సీఐ.నాగార్జున,ఎస్.ఐ




మాధవ రెడ్డి,జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కోట నాయక్ గారు పాల్గొని విద్యార్థులతో మాట్లాడటం జరిగింది . సి.ఐ నాగార్జున మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వలన మానసిక ప్రశాంతత లభిస్తుందని చదువుతో పాటు క్రీడలు చాలా ముఖ్యం అని తెలిపారు. జిల్లా యువజన అధికారి కోటా నాయక్ మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం వలన కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం పై వివరణ,మై భారత్ పోర్టల్ లో యువత రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు . ఎస్.ఐ మాధవరెడ్డి మాట్లాడుతూ మద్యం,డ్రగ్స్ కు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దు అని మాదకద్రవ్యాలను స్వీకరించే వారి పై చట్టరీత్యా కఠిన శిక్షలు ఉంటాయి అని నేరాల పై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం విజేతలకు బహుమతులు,ప్రశంస పత్రాలు ,అందజేశారు. కార్యక్రమంలో స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్,కళాశాల ప్రిన్సిపల్ అంబయ్య,వైస్ ప్రిన్సిపాల్ డా.సుధాకర్ సేవా బృందం సభ్యులు హర్షిత్,కళాశాల లెక్చరర్స్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాష్టమి మహోత్సవంలో మాతృశక్తి శోభా ప్రదర్శన

- మనోహరాబాద్‌లో దుర్గా వాహిని ఆధ్వర్యంలో కన్యా, ఆయుధ పూజలు

**మనోహరాబాద్, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో మంగళవారం దుర్గాష్టమి మహోత్సవాన్ని దుర్గా వాహిని మాతృశక్తి ఆధ్వర్యంలో భవానీ మత మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కన్యా పూజ, ఆయుధ పూజలు నిర్వహించగా, భక్తుల సందడి నెలకొంది. ప్రాంత దుర్గా వాహిని సంయోజిక శ్రీమతి వాణి సక్కుబాయి మాట్లాడుతూ, "ఆడది అబల కాదు, సబల. శక్తి ఉపాసన ద్వారా యువతీ మాతృమూర్తులు



జగన్మాత రూపాన్ని సాక్షాత్కరించాలి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు పబ్బ సత్యనారాయణ, మాతృశక్తి సంయోజిక గొపిశెట్టి అనంత లక్ష్మి, విభాగ్ సంఘటన మంత్రి మల్లేష్, జిల్లా సంయోజిక ర్యాకల నిత్యమీన, సహ సంయోజిక చెలిమెల వైష్ణవి, కళాశాల విద్యార్థిని ప్రముఖ్ చెలిమెల కృతిక, సంస్కార శాల ప్రముఖ్ కుమ్మరి మౌనిక, తూప్రాన్ ప్రఖండ సంయోజక్ అనిల్, సహ సంయోజక్ గణేష్, భవానీ మత ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడిగా వెంకటేశ్వరరావు



**ఎలిగేడు, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడిగా మాజీ ఉపసర్పంచ్ కోరుకంటి వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఐకమత్యమే మహాబలం అని పేర్కొంటూ, ఫోటోగ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కట్ల తిరుపతి, విజయ్ కుమార్, శివకుమార్, శ్రీధర్, నాగరాజు, సంతోష్, శ్రావణ్, మహేందర్, పవన్, రాజ్, గణేష్, రాజశేఖర్, అజయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి జిల్లా డీఎస్సీడివో శ్యామ్ సుందర్ ను విధుల నుండి తక్షణమే బర్తరఫ్ చేయాలి

- ఎస్సీ అభివృద్ధి శాఖ మినిస్టీరియల్ స్టాఫ్ మహిళా వింగ్ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి కె.లత డిమాండ్...
-మహిళా ఉద్యోగులకు సంఘీభావం తెలిపిన రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ, టీఎన్జీవో, హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ కు అభినందనలు...

**యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మహిళా ఉద్యోగుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసి మానసిక వేదనకు గురిచేస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా డీఎస్సీడివో అధికారి తక్షణమే శ్యామ్ సుందర్ ను విధుల నుండి బర్తరఫ్ చేయాలని ఎస్సీ అభివృద్ధి శాఖ మినిస్టీరియల్ స్టాఫ్ మహిళా వింగ్ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి కె.లత డిమాండ్ చేశారు. ఒంటరి మహిళ ఉద్యోగులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న ఎంతటి వారినైనా వదిలేయలేదని ఆమె హెచ్చరించారు. శ్రీమతి కె.లత మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ మహిళల పట్ల ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తూ వృత్తి ధర్మానికే మచ్చ తెచ్చిన డీఎస్సీడీవోను తక్షణమే



సర్వీస్ నుండి తొలగించాలని ఆమె డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఫైళ్ళకు మోక్షం కలిగించకుండా కొర్రీలు పెడుతూ, అసలు పని పక్కకు పెట్టి పరిపాలనలో చేతులెత్తేసి సతాయిస్తున్న సదరు అధికారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖలో పని చేస్తున్న మహిళా సిబ్బంది అధైర్యపడాల్సిన అవసరం లేదని, మినిస్టీరియల్ స్టాఫ్ మహిళా వింగ్ తమకు అండగా ఉంటుందని శ్రీమతి కె.లత ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఇట్టి విషయంలో తక్షణమే స్పందించినందుకు రాష్ట్ర అధ్యక్షులు వుప్పు సత్యనారాయణ కు, హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ కు టీఎన్జీవో యాదాద్రి జిల్లా శాఖకు ఎస్సీ అభివృద్ధి శాఖ మినిస్టీరియల్ స్టాఫ్ మహిళా వింగ్ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి కె.లత అభినందనలు తెలిపారు.

# అచ్చంపేట అభివృద్ధిపై రివ్యూ సమావేశం

- ఎమ్మెల్యే వంశీకృష్ణ, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు పాల్గొనడం



**అచ్చంపేట, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అచ్చంపేట మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన రివ్యూ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు. పట్టణ సమస్యలపై చర్చించి, అభివృద్ధి పనులపై సూచనలు చేశారు.

# ఎస్సీ అభివృద్ధి శాఖలో 1392 అవుట్ సోర్సింగ్ సేవల కొనసాగింపు...

- మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కు ధన్యవాదాలు తెలిపిన ఉప్పు సత్యనారాయణ...

**హైదరాబాద్,సెప్టెంబర్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎస్సీ అభివృద్ధి శాఖలో 1392 ఔట్ సోర్సింగ్ పోస్ట్ లను కొనసాగించేందుకు ముఖ్యమంత్రి అంగీకరించినందుకు తెలంగాణ ఎస్సీ అభివృద్ధి శాఖ మినిస్టర్ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ హర్షం వెలిబుచ్చారు. కాంట్రాక్ట్, పార్ట్ టైం మరియు ఔట్ సోర్సింగ్ సిబ్బందిని కొనసాగించేందుకు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల శాఖల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. పోస్టుల కొనసాగింపు వల్ల ఎస్సీ అభివృద్ధి శాఖ అభివృద్ధికి



మార్గం సుగమమవుతుందని, ప్రీమెట్రిక్ పోస్ట్ మెట్రిక్, వసతి గృహాలు ప్రత్యేక న్యాయస్థానాలు, జిల్లా కార్యాలయాలలో సేవలు ప్రతిష్టమవుతాయని ఆయన అన్నారు. పొరుగు సేవల సిబ్బందినీ కొనసాగించడం వల్ల విద్యార్థులకు వసతి సదుపాయాలు ఆహారం, విద్యా, భద్రత లాంటి సదుపాయాలు కలుగుతాయని, నిరుద్యోగ సమస్య తీరుతుందని ఉప్పు సత్యనారాయణ అన్నారు. మంచి వాతావరణం ఏర్పడుతుందనీ, విద్యార్థులకు ఉన్నత లక్ష్యాలను సాధించడానికి సహకరించడమే ప్రభుత్వ ఉన్నత లక్ష్యమని, అందుకు సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రికి, ఎస్సీ డిపార్ట్మెంట్ అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కు ఉప్పు సత్యనారాయణ ధన్యవాదాలు తెలిపారు.

# వైభవంగా దుర్గా నవరాత్రి ఉత్సవాలు

**యాచారం,సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దుర్గా నవరాత్రి ఉత్సవాలు సోమవారం నుంచి వైభవంగా ప్రారంభమయ్యాయి. యాచారం మండల పరిధిలోని నక్కర్త చౌరస్తా లో జై హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



ప్రతిష్టించి దుర్గాదేవి మాతకు యూత్ అసోసియేషన్ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. రెండవ రోజు వేదమాత శ్రీ గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# సనాతన ధర్మ రక్షకుడిగా చరిత్రలో నిలిచే బండి సంజయ్ కుమార్

- శ్రీ మహాశక్తి దేవాలయంలో కొండూరి పద్మావతి ఆధ్యాత్మిక సందేశం

**కరీంనగర్, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం కరీంనగర్‌లోని శ్రీ మహాశక్తి దేవాలయంలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక ఉపాసకురాలు శ్రీమతి కొండూరి పద్మావతి భక్తులకు సౌందర్య లహరి, కనకధారాస్తోత్రం సహా వివిధ దేవతా స్తోత్రాల పారాయణం నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన మహిళలకు సవివరంగా అర్థమయ్యే రీతిలో ధార్మిక సందేశాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "దేశాన్ని కాపాడేందుకు సైనికులు ఎంత కష్టపడతారో, సనాతన ధర్మాన్ని నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరూ అలానే కృషి చేయాలి. రాజకీయాల్లో ఉన్నా ధర్మాన్ని విడిచిపెట్టకుండా కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగిన బండి సంజయ్ కుమార్ ధర్మ పరిరక్షణకు అంకితమై ఉన్నారు. ఆయన సేవలకు అమ్మవారి ఆశీస్సులు ఎప్పటికీ ఉంటాయి" అని పేర్కొన్నారు. శ్రీ మహాశక్తి దేవాలయ నిర్మాణం ద్వారా ధర్మ పరిరక్షణకు బండి సంజయ్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని







ఆమె అభిప్రాయపడ్డారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దేవాలయాన్ని దర్శించేందుకు వేలాది మంది భక్తులు తరలివస్తుండటం, అమ్మవారి దీక్షను అనేక మంది చేపట్టడం, వివిధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడటం సంతోషకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా దుర్గా అమ్మవారు గాయత్రి దేవి రూపంలో పసుపు కొమ్ముల అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం లింగార్చన నిర్వహించగా, బుధవారం అమ్మవారు శాకాంబరి అలంకరణలో శ్రీ అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

## అంగరంగ వైభవంగా నవరాత్రుల ఉత్సవాలు

● గాయత్రి దేవి రూపంలో అమ్మవారి దర్శనంతో భక్తుల సందడి



**ఆమనగల్, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శ్రీ దుర్గాభవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రుల రెండవ రోజు గాయత్రి దేవీ రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉర్సు శ్రావణి సీతారాం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మండపం హిందూ సాంప్రదాయాన్ని ప్రతిబింబిస్తూ ఆకర్షణగా మారింది.పూజ మండపంలో చత్రపతి శివాజీ మహారాజ్, శంభాజీ మహారాజ్, స్వాతంత్ర వీర సవార్కర్, జగద్గురు ఆదిశంకరాచార్య, బాలగంగాధర్ తిలక్, స్వామి వివేకానంద, ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రాలు ఏర్పాటు చేయడం ద్వారా హైందవ విలువలకు ప్రాధాన్యం ఇచ్చారు.ఉత్సవ కమిటీ సభ్యులు ప్రవీణ్, శ్రీశైలం, నిఖిల్, వంశీ, అప్పీ, సంబ, టిల్లు, అజయ్, అంజి, మధు, పవన్, మహేశ్ తదితరులు నిబద్ధతతో సేవలందించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి పూజను ఘనంగా నిర్వహించారు.

## బాంబుల మోతతో బిక్కుబిక్కుమంటున్న గ్రామాలు

● అల్ట్రాటెక్ కంపెనీ బ్లాస్టింగ్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్



**రామగుండం, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పాలకుర్తి మండల పరిధిలోని తక్కలపల్లి, పాలకుర్తి, రామారావుపల్లి, కొత్తపల్లి గ్రామాలు ప్రతిరోజూ బసంతనగర్‌లోని అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ బ్లాస్టింగ్ మోతతో వణికిపోతున్నాయి. మధ్యాహ్నం సమయంలో ఏకకాలంలో రెండు మూడు బాంబులు పేల్చడం వల్ల ఇళ్లకు బీటలు వారుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కేశోరాం కంపెనీ ఉన్నప్పుడు ఇంత తీవ్రత కనిపించలేదని, అల్ట్రాటెక్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇష్టారాజ్యంగా బ్లాస్టింగ్ చేస్తూ గ్రామాలను శ్మశానంగా మార్చేస్తున్నారని మండిపడుతున్నారు. దత్తత గ్రామాలను ఇప్పటివరకు సందర్శించకపోవడం, ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడం, స్థానిక రైతుల భూములు తక్కువ ధరకు కొనుగోలు చేసి వారసులకు ఉద్యోగాలు ఇవ్వకుండా స్థానికేతరులకు అవకాశాలు కల్పించడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.సిఎస్ఆర్ నిధుల ద్వారా కనీస అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకపోవడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**బెల్లంపల్లి,సెప్టెంబర్ 23( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఇసుక ట్రాక్టర్ పట్టివేత బెల్లంపల్లి మండలం తాళ్ల గురిజాల శివారులో నెన్నెల మండలం మైలారం నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను ఎస్సై రామకృష్ణ పట్టుకున్నారు. వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఆయన తెలిపారు. అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## సారథి పోర్టల్ సేవలు ప్రారంభం

● -ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
-ఆర్టీఏ మెంబర్ రాహుల్



**కరీంనగర్, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తిమ్మాపూర్ ఆర్టీఏ కార్యాలయంలో సారథి పోర్టల్ సేవలు మంగళవారం ప్రారంభమయ్యాయి. మొట్టమొదటి లెర్నింగ్ లైసెన్స్‌ను ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "లైసెన్స్‌లకు సంబంధించిన అన్ని సేవలు ఇప్పుడు సారథి పోర్టల్ ద్వారా ఆన్లైన్‌లో పొందవచ్చు. ఎన్వోసీ అవసరం లేకుండా చిరునామా మార్పు, స్లాట్ బుకింగ్, డాక్యుమెంట్ అప్లోడ్, రోడ్డు భద్రత వీడియో వీక్షణ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి" అని తెలిపారు.కార్యక్రమంలో ఎంవిఐ రవికుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ కేసులు ఎత్తివేయాలి: బీజేపీ డిమాండ్



**రామగుండం, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
2020 అక్టోబర్ 27న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో దిష్టిబొమ్మ దహనం చేసిన సందర్భంలో పలువురు బీజేపీ నాయకులపై అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా కేసులు నమోదు చేసినట్లు బీజేపీ నేతలు ఆరోపించారు.పిడుగు కృష్ణ ముదిరాజ్, గుండెబోయిన లక్ష్మణ్ యాదవ్, గుర్రం సురేష్, కర్రవుల డేవిడ్ రాజ్, పెండ్యాల రవి, బుంగ మహేష్, భాషబోయిన వాసు, పవన్ కుమార్, ముప్పు యాదగిరి తదితరులపై నమోదైన కేసులను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి, మాజీ జిల్లా కార్యదర్శి జక్కుల నరహరి డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ దుర్వినియోగంపై బీజేపీ ఫిర్యాదు

● ప్రైవేట్ వ్యక్తుల మీడియా సమావేశాలపై పోలీసులకు ఆధారాలు సమర్పణ



**గజ్వేల్, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ముట్రాజ్‌పల్లి రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని కొందరు ప్రైవేట్ వ్యక్తులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ వ్యక్తిగత మీడియా సమావేశాలకు వాడుకోవడాన్ని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్ ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు.ప్రభుత్వ బాధ్యతలు లేని వ్యక్తులు అధికారిక స్థలాన్ని వ్యక్తిగత ప్రయోజనాలకు వినియోగించడం చట్టవ్యతిరేకమని పేర్కొన్నారు. ఫిర్యాదులో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కుడిక్యాల రాములు, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు నత్తి శివకుమార్, కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకటరెడ్డి, నాయిని సందీప్ కుమార్, మడుగురి నరసింహ ముదిరాజ్, చిక్కుడు ప్రసాద్, పంజాల శివకుమార్ గౌడ్, నాగు ముదిరాజ్, మంద వెంకట్, కాళ్ల సాయికుమార్, బత్తిని నరేష్, శివలింగు బాలరాజ్, తుప్పతి నరేష్, చిక్కుడు సాయి, కోటే స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి తొలి పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా వెంకటరమణ

●-26 ఏళ్ల అనుభవంతో ప్రభుత్వ ఉత్తర్వులు



**కల్వకుర్తి, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కల్వకుర్తి సీనియర్ కోర్టులో తొలి పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా న్యాయవాదిగా 26 ఏళ్ల అనుభవం కలిగిన కోట్ల వెంకటరమణను ప్రభుత్వం నియమించింది. సోమవారం రాష్ట్ర న్యాయశాఖ ఉత్తర్వుల మేరకు ఆయనకు మూడు సంవత్సరాల పదవీకాలం మంజూరైంది. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

## గాయత్రీదేవి అలంకారంలో అమ్మవారి దర్శనం



**ఆమనగల్లు, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆమనగల్లు మండలంలోని కోనాపూర్ గ్రామంలో దుర్గామాత సేవా సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు "శ్రీ గాయత్రీదేవి" అలంకార దర్శనం భక్తులను ఆకట్టుకుంది. సకల మంత్రాల మూలశక్తిగా, వేదమాతగా ప్రసిద్ధి పొందిన గాయత్రీదేవి ముక్త, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలతో ప్రకాశించే ఐదు ముఖాలతో, చేతుల్లో శంఖం, చక్రం, గద, అంకుశం ధరించి భక్తులకు దర్శనమిచ్చింది. ఈ పుణ్యసందర్భంగా గ్రామస్థులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీర్వాదం పొందారు. దుర్గామాత సేవా సమితి కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని శ్రద్ధా భక్తులతో నిర్వహించారు. ఇందులో భాగంగా ఈరోజు గొడుగు రమేష్, జాజాల వీరయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది.

## హనుమాన్ దేవస్థానానికి రూ.20 లక్షల నిధుల మంజూరు

●ప్రణవ్ కృషితో ఆలయ అభివృద్ధికి ఊపందిన కాంగ్రెస్ ప్రభుత్వం

**హుజురాబాద్, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హుజురాబాద్ నడిబొడ్డున ఉన్న హనుమాన్ దేవస్థానానికి రూ. 20 లక్షల ఎస్డీఎఫ్ నిధులు మంజూరయ్యాయి. గతంలో అభివృద్ధికి నోచుకోని ఆలయానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కృషితో నిధులు మంజూరయ్యాయని దేవస్థాన చైర్మన్ కొలిపాక శంకర్ తెలిపారు.మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార దినాన ఇచ్చిన హామీని ప్రణవ్ నెరవేర్చారు. హిందుత్వం పేరుతో ప్రచారం చేసే ఎంపీలు ఆలయాలకు నిధులు కేటాయించలేదని, ప్రజా ప్రభుత్వంలో గుళ్లు-బడులు అభివృద్ధి చెందడం శుభపరిణామం" అని పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులు ప్రణవ్ చిత్రపటానికి పాలాభిషేకం





నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ ఈవో, కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పట్టణ మండల అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

**కబరిస్తాన్ ప్రహరీ గోడ, కమ్యూనిటీ హాల్‌కు రూ. 15 లక్షల నిధుల మంజూరు**

-ముస్లిం మైనార్టీ సమస్యలకు పరిష్కారం చూపిన ప్రణవ్

హుజురాబాద్ మండలంలోని పెద్దపాపయ్యపల్లి, కందుగుల గ్రామాల్లో కమ్యూనిటీ హాల్, కబరిస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణానికి రూ. 15 లక్షల ఎస్డీఎఫ్ నిధులు మంజూరయ్యాయి. మైనార్టీ సోదరులు, నాయకులు గతంలో అనేక పార్టీలకు వినతులు చేసినా స్పందన లేకపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రణవ్ నాయకత్వంలో సమస్య పరిష్కారమయ్యిందని తెలిపారు. ప్రణవ్, మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ప్రణవ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా మైనార్టీ సోదరులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకుడు డేరంగుల బానుకుమార్ మృతి





**ఇబ్రహింపట్నం సెప్టెంబర్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
కర్నంగూడ లో బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకుడు డేరంగుల బానుకుమార్ ఆకస్మిక మృతి. సమాచార తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ నేతల తో కలిసి బానుకుమార్ పార్థివ దేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన బిఆర్ఎస్ నేతలు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మంచి కార్యకర్తను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు . కర్నంగూడలో అంత్యక్రియల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## జగిత్యాలలో గంజాయి పట్టివేత

● ఇద్దరు యువకుల అరెస్ట్




**జగిత్యాల, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్కేఎన్ఆర్ డిగ్రీ కళాశాల సమీపంలో సోమవారం టౌన్ పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో 200 గ్రాముల ప్రభుత్వ నిషేధిత గంజాయి పట్టుబడింది. గంజాయి తరలిస్తున్న జగిత్యాల రూరల్ మండలం తకల్లపల్లికి చెందిన నర్ర హరీష్, మోతే మాలవాడకు చెందిన దమ్ము ఉదయ్ కిరణ్ అనే ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు.వారి వద్ద నుండి గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. కరుణాకర్ తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సమాచారం.

# బాల సదన్, శిశుగృహ సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి

-చిన్నారులకు పండ్ల పంపిణీ, వసతి గదుల తనిఖీ




**కరీంనగర్, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి కె. వెంకటేష్ మంగళవారం బాల సదన్, శిశుగృహాలను సందర్శించారు. చిన్నారులతో ముచ్చటించి క్రమశిక్షణ, విద్యలో ఉత్తీర్ణతపై ప్రోత్సాహం కల్పించారు.వంటగది, ఆహార నిల్వ గదులను పరిశీలించి, ఆరోగ్య సమస్యలపై శ్రద్ధ వహించాలని సూచించారు. చిన్నారులకు పండ్ల పంపిణీ చేశారు. న్యాయ సేవ అవసరమైతే సంప్రదించాలని తెలిపారు. ఉద్యోగ కొరత ఉన్నట్లు గుర్తించారు.కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, బాల సదన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఐడిఎస్ఎంటి పనులు వేగవంతం చేయండి

-పార్కింగ్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి
-సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ టవర్ సర్కిల్ పరిసర ప్రాంతాలకు వచ్చే ప్రజలకు పార్కింగ్ స్థలాల కొరత కారణంగా తీవ్ర అసౌకర్యం ఏర్పడుతోందని, ఐడిఎస్ఎంటి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మంగళవారం అధికారులను ఆదేశించారు.కాంప్లెక్స్ షట్టర్లు, పార్కింగ్ ప్రాంతం, ఇతర మౌలిక సదుపాయాల పనులను నెల రోజులలో పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. పనుల పురోగతిని పరిశీలించిన అనంతరం, ప్రజలకు సౌకర్యం కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీ రాజేంద్ర ప్రసాద్, అసిస్టెంట్ ఇంజినీర్ శ్రీ సతీష్, కాంట్రాక్టర్ శ్రీనివాస్, అజ్మల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.దుర్గాదేవి నవరాత్రులను పురస్కరించుకొని టవర్ సర్కిల్ వద్ద ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారిని దర్శించుకొని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న సుడా చైర్మన్ శ్రీ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, స్థానిక భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వనదేవతల సన్నిధిలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

-మేడారం జాతర అభివృద్ధిపై ముఖ్యమంత్రి పర్యటన



**మేడారం, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ కుంభమేళగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతర అభివృద్ధి, ఆలయ విస్తరణ, భక్తులకు మరింత సౌకర్యాల కల్పన దిశగా ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి మంగళవారం ఉమ్మడి జిల్లాలో పర్యటించారు. రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, శాసనసభ్యుల సమక్షంలో జరిగిన ఈ పర్యటనలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మేడారం వనదేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర ప్రాంతంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించినట్లు సమాచారం. భక్తుల రాకపోకలకు అనువుగా మౌలిక సదుపాయాలు మెరుగుపరచాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.

# శరన్నవరాత్రులు.. గాయత్రీ దేవి అలంకరణలో అమ్మవారి దివ్య దర్శనం



**యాచారం సెప్టెంబర్ 23 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
యాచారం మండల పరిధిలోని మేడిపల్లి హనుమాన్ దేవాలయం వద్ద దేవి శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు మంగళవారం గాయత్రీ దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వేద పండితులు వట్టిపల్లి ప్రవీణ్ కుమార్ శర్మ గత సంవత్సరం పట్టు వస్త్రాలు గ్రహీత వనదపు శ్రీకాంత్ కురుమ వారి కుటుంబ సభ్యులతో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు . గాయత్రీ మంత్ర జపం, దేవీ స్తోత్ర పారాయణం చేశారు, ఇది భక్తులను ఆధ్యాత్మిక భావనలో మునిగితేలేలా చేసింది. ఈశరన్నవరాత్రుల ఉత్సవాలు మేడిపల్లి గ్రామంలో సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తాయి. గాయత్రీ దేవి అలంకరణలో అమ్మవారి దర్శనం భక్తులకు మానసిక శాంతిని, ఆధ్యాత్మిక ఉత్తేజాన్ని అందిస్తోంది. ఈ ఉత్సవాలు రాబోయే రోజుల్లో మరింత వైభవంగా కొనసాగనున్నాయి, భక్తులు అమ్మవారి కృపాకటాక్షాల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనారు .

# జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థలను సద్వినియోగం చేసుకోవాలి





- రైతు కమిషన్ చైర్మన్ కొదండరెడ్డి




**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ శ్రీ కొదండరెడ్డి నేతృత్వంలో కమిషన్ బృందం మంగళవారం రాజేంద్రనగర్‌లోని భారతీయ వరి పరిశోధన సంస్థ (ఐఐఆర్ఆర్), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐపీహెచ్ఎం) కేంద్రాలను సందర్శించింది. రాష్ట్ర రైతులకు, వ్యవసాయ అధికారులకు శిక్షణ కార్యక్రమాలు అందించేందుకు ఈ జాతీయ సంస్థలను పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.ఎం. సుందరం, ఎన్ఐపీహెచ్ఎం డైరెక్టర్ జనరల్ డాక్టర్ సాగర్ హనుమంత్ సింగ్, శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రసాద్ బాబు, డాక్టర్ మహేంద్ర కుమార్ తదితరులు కమిషన్ బృందానికి పరిశోధనల వివరాలు, శిక్షణ విధానాలు వివరించారు. వరి సాగు పెరుగుతున్న నేపథ్యంలో భూసార పరీక్ష పరికరాలు, కొత్త వరి వంగడాలు, చీడపీడల నివారణ పద్ధతులపై సమీక్ష జరిగింది.రైతులు యూరియా వినియోగాన్ని తగ్గించుకోవాలని, నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందుల వల్ల రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని కమిషన్ చైర్మన్ కొదండరెడ్డి పేర్కొన్నారు. సీజన్‌కు సంబంధించి పత్రికల ప్రకటనల ఆధారంగా నకిలీ ఉత్పత్తులు కొనకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ సభ్యులు గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్, చెవిటి వెంకన్న యాదవ్, మెంబర్ సెక్రటరీ గోపాల్, కమిషన్ అధికారులు సంధ్య, హరి, శ్రావణి, రజిత పాల్గొన్నారు.తెలంగాణ రైతాంగానికి రాజేంద్రనగర్‌లోని జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థలు మరింత ఉపయోగకరంగా ఉండేలా శాస్త్రవేత్తలు, అధికారులు కృషి చేయాలని కమిషన్ సూచించింది.

# లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి

-కేసీఆర్ పాలనపై తీవ్ర విమర్శలు
- కాంగ్రెస్ హామీల అమలుపై స్పష్టత



**మంచిర్యాల, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మందమర్రి బి1 డివిజన్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం కార్మిక, మైనింగ్, ఉపాధి శాఖ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి 82 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ రాచరిక పాలన సాగించారని, అక్రమ కేసులు, అరెస్టులతో ప్రజలను భయపెట్టారని విమర్శించారు.60 వేల కోట్ల అప్పును 8 లక్షల కోట్లకు పెంచిన కేసీఆర్ పాలన రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని, ఇప్పుడు ఆ అప్పుకు వడ్డీగా 5 వేల కోట్ల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తున్నదని తెలిపారు. కేసీఆర్ తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని వివరించారు.గత ప్రభుత్వంలో టీఆర్ఎస్ నేతలకే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించారని, అర్హులైన పేదలకు ఇళ్లు ఇవ్వాలని తాను అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. 9 వేల కోట్ల రూపాయలతో సన్న బియ్యం పంపిణీ జరుగుతోందని, గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు, డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 17 లక్షల రేషన్ కార్డులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. కొత్త గనులపై ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మంచి నిర్ణయం తీసుకున్నారని, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనుల వేలంలో పాల్గొనకుండా చేసిన కారణంగా స్థానికులు ఉద్యోగాలు కోల్పోయారని తెలిపారు. మందమర్రి ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీలు అధ్వానంగా ఉండేవని, తాను వచ్చాక 50 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు.గత ప్రభుత్వం కమిషన్ల కోసమే భారీ కట్టడాలు నిర్మించిందని, అమృత్ పథకం ద్వారా మందమర్రి ప్రజలకు శాశ్వత మంచినీటి సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. 42 వేల కోట్లతో మిషన్ భగీరథ పథకం తీసుకొచ్చినా ఒక్క ఇంటికీ త్రాగునీరు అందలేదని, అది పూర్తిగా విఫలమైన ప్రాజెక్ట్‌గా నిలిచిందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాల పేరుతో వేల కోట్ల రూపాయలు దోచుకుందన్నారు.

# రైతులకు అండగా నిలిచిన ఎస్పీ సుధీర్ రామ్నాథన్‌కు ఘన సన్మానం

● యూరియా పంపిణీలో చొరవ చూపిన పోలీస్ అధికారి సేవలను ప్రశంసించిన డాక్టర్ వివేక్



**మహబూబాబాద్, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లాలో యూరియా పంపిణీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ, రైతులకు అండగా నిలిచిన మహబూబాబాద్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ సుధీర్ రామ్నాథన్ కేకన్‌ను జాతీయ డి.ఎస్.ఎఫ్.ఐ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ మంగళవారం ఘనంగా సన్మానించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, పంపిణీ కేంద్రాలను స్వయంగా సందర్శిస్తూ, సాధారణ ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ, సమయానుకూలంగా చర్యలు తీసుకున్న ఎస్పీ సేవలను డాక్టర్ వివేక్ ప్రశంసించారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, శాంతి భద్రతలు కాపాడుతూ, వ్యవసాయ రంగానికి మద్దతుగా నిలిచిన పోలీస్ వ్యవస్థను అభినందించారు.ఈ సందర్భంగా రైతులు, స్థానిక నాయకులు ఎస్పీకి ధన్యవాదాలు తెలుపుతూ, ఆయన సేవలు మరింత ప్రజల మేలకు ఉపయోగపడాలని ఆకాంక్షించారు.

# వేములవాడలో రాజన్న ఆలయ విస్తరణ పనులు వేగవంతం

-ఈవో కార్యాలయం సహా పలు నిర్మాణాల కూల్చివేత




**వేములవాడ, సెప్టెంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడను టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో అధికారులు విస్తరణ పనులను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పరిసరాల్లోని పలు నిర్మాణాలను తొలగిస్తూ, రోడ్డు వెడల్పు పనులు చేపట్టారు.ప్రధాన ఆలయం ముందు ఉన్న కళాభవన్‌ను వారం క్రితం కూల్చివేయగా, తాజాగా ఆలయం వెనుక భాగంలో ఉన్న ఆలయ ఈవో కార్యాలయాన్ని తొలగిస్తున్నారు. ఈవో కార్యాలయం తో పాటు ప్రసాదాల తయారీ విభాగం, ఓపెన్ స్లాబ్, గోదాం, నివేదనశాల, ప్రసాదాల విక్రయ కేంద్రాలను కూడా కూల్చివేసే పనులు కొనసాగుతున్నాయి. విస్తరణ పనుల అనంతరం భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేలా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. వేములవాడ అభివృద్ధి దిశగా జరుగుతున్న ఈ చర్యలు భక్తజన సముదాయంలో ఆసక్తిని కలిగిస్తున్నాయి.